Sakshi Dt- 16/05/14.

# మెట్రో జోరు...



నాగోలు - మెట్టుగూడ రూట్లో ఎలివేటెడ్ మెట్రో రైలు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పిల్లర్లపై మెట్రో పట్టాలు పరుచుకుంటున్నాయి. విద్యుదీకరణ పనులు జోరందుకున్నాయి. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ఆధునిక హంగులతో నిర్మితమౌతున్న మెట్రో రైల్వే స్టేషన్ ప్రయాణీకులను విశేషంగా ఆకర్షిస్తోంది. దానిపక్కనే రూపుదిద్దుకుంటున్న మెట్రో డిపోలో పరిపాలన భవనం(ఆపరేషన్ కంట్రోల్ సెంటర్) నిర్మాణం కూడా చూపరులను కట్టిపడేస్తోంది. జూన్‌లో మెట్రో ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్‌లు సన్నాహాలు చేస్తున్న విషయం విదితమే. ఈ మార్గంలో వచ్చే ఏడాది మార్చి 22న మెట్రో రైళ్లు పరుగులు తీయనున్నట్లు హెచ్ఎంఆర్ వర్గాలు తెలిపాయి. - సాక్షి, సిటీబ్యూరో

ఫొటోలు: వెంకట్ పులిపాటి



